రోడ్డుకు అడ్డుగా నిర్మించిన గోడ కూల్చివేత

రోడ్డుకు అడ్డుగా నిర్మించిన కూల్చిన గోడ

కాగజ్‌నగర్, మార్చి 18: పట్టణంలోని ఈఎస్ఐ వాటర్ ట్యాంక్ సమీపంలో, పేపర్ మిల్లు క్రీడాప్రాంగణం ఎదురుగా జేకే యాజమాన్యం రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడలను పాలకవర్గం సోమవారం జేసీబీ సహాయంతో తొలగించారు. గత పాలక వర్గం హయంలో జేకే యాజమాన్యం తమకు చెందిన స్థలంగా రోడ్డుకు అడ్డుగా గోడలు నిర్మించారు. గతంలో కొందరు నాయకులు, పట్టణ ప్రజలు అడ్డుకునే ప్రయత్నం చేసిన ప్పటికి యాజమాన్యం పట్టించుకోకుండ గోడలు నిర్మించారు. దీంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇది గమనించిన నూతన పాలకవర్గం పేపర్ మిల్లు యాజమాన్యానికి నోటీసు అందించి రోడ్డుకు అడ్డుగా ఉన్న గోడలు తొలగించి రోడ్డు వినియోగం లోకి తెచ్చారు. సిర్పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, ఉన్నారు.

పబ్లిక్‌స్కూల్ ప్రవేశానికి విద్యార్థుల ఎంపిక

అదనపు కలెక్టర్ దాసరి వేణు

ఆసిఫాబాద్, మార్చి 18 : షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతిలో ప్రవేశానికి అర్హతగల విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ దాసరి వేణు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని తన ఛాంబర్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమశాఖ అధికారి సజీవన్‌తో కలిసి డ్రా పద్ధతిన విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత విద్యాభ్యాసానికి 1వ తరగతిలో ప్రవేశాలకు జిల్లా నుంచి ఒక విద్యార్థిని లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. కాగజ్‌నగర్ మండల కేంద్రానికి చెందిన ఆర్యన్ గవాడి ఎంపిక కాగా, వెయిటింగ్ లిస్టులో బెండారే హిమాన్స్, దుర్గం భవ్యన్ ఉన్నారని తెలిపారు. ఎంపికైన విద్యార్థి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ స్పోర్ట్స్ అకాడమీకి జిల్లా జట్టు

స్పోర్ట్స్‌కు ఎంపికైన విద్యార్థులతో అధికారులు

ఆసిఫాబాద్, మార్చి18 : గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో 5వ తరగతి ప్రవేశం కోసం జిల్లా జట్టు పాల్గొనడం జరుగుతుందని గిరిజన సంక్షేమ క్రీడాధికారి మీనారెడ్డి తెలిపారు. సోమవారం ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌కు విద్యార్థులను తీసుకువెళ్లినట్లు వివరించారు. 10మంది విద్యార్థులు ప్రవేశ ఎంపిక క్రీడల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులలో మంగా వతి, సుమ, మీనారెడ్డి వెళ్లారు. కార్యక్రమంలో ఏటీడీవో క్షేత్రయ్య, ఎసీఎంవో ఉద్దవ్, జీసీడీవో శకుంతల, పేటా కార్యదర్శి కృష్ణ మూర్తి, వార్డెన్ విజయశాంతి, ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
ఉచిత శిక్షణ-ఉపాధి
jobs Apply Now!
★Solar, 5G, Drone, Hardware లతో పాటు కంప్యూటర్‌లో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించబడును. Cont: PMKK, కోటక్ మహింద్ర బ్యాంక్ ఎదురుగా, మంచిర్యాల. సెల్: 7095780999, 7095906999, 7095807999.
NTK-311116

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

మిర్చి రైతుకు 'ధరాఘాతం'

- గత సంవత్సరం కన్నా రూ. 3 వేల నుంచి రూ. 4 వేలు తగ్గిన ధర
- సాగు ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గింది
- ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలి
- మండలంలో 250 ఎకరాల్లో సాగు

రైతుల దగ్గరనే కుప్పలు కుప్పలుగా మిర్చి

చెట్ల మీదనే పండువారి పోతున్న మిర్చి

పెంచికల్‌పేట్, మార్చి 18: మండలంలోని మిర్చి సాగు చేస్తున్న రైతులకు ఈ సారి దిగుబడి లేక, ధర రాక ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం కన్నా ఈ సారి రూ. 3 వేల నుంచి 4 వేల వరకు ధర తగ్గడంతో ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని మిర్చి రైతులు కోరుతున్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత కరెంటు తోపాటు రైతుబంధు సమయానికి అందించి వ్యవసాయాన్ని ప్రోత్సహించారు. దీంతో రైతులు వరి, పత్తి సాగు కాకుండా చిరుధాన్యాలు, మిర్చి సాగుకు మొగ్గు చూపారు. మిర్చికి మద్దతు ధర కల్పించడంతో ఆర్థికంగా ఎదిగారు. దీంతో ఈ ఏడు కూడా మిర్చి సాగువైపు రైతన్నలు మొగ్చు చూపారు. మండలంలోని పెద్దవాగు, బొక్కివాగు పరీవాహక గ్రామాలైన చేడ్వాయి, బొంబాయిగూడ, మోట్లగూడ, గొంట్లపేట్, ఎల్కపల్లి, ఎల్లూరు గ్రామాల రైతులు, బోర్‌వెల్ సౌకర్యం కలిగిన కొండపల్లి, లోడ్పల్లి రైతులు 250 మంది సన్న,దొడ్డు రకం మిర్చి సాగు చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరెంటు కోతలు ప్రారంభం కావడం, మిర్చి పంటకు తెగుళ్లు ఎక్కువ కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగు నీరు లేక పోవడం, తెగుళ్ల నివారణకు మందుల వాడకానికి ఎక్కువ మొత్తంలో వెచ్చించడం, ధర , దిగుబడి తక్కువ రావడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. గత సంవత్సరం మిర్చి ధర 23 వేల నుంచి 24 వేల వరకు పలికింది. కానీ ఈ సంవత్సరం రూ.19 వేల ధర మాత్రమే మార్కెట్లో ఉంది. రైతులకు దిగుబడి తగ్గి మార్కెట్లో సరైన మద్దతు ధర లేకపోయేసరికి మిర్చి సాగు రైతులకు ఘాటు దెబ్బ ఎదురైంది. పంటకు ధర లేక పోవడంతో కల్లాల మీద ఎండుమిర్చిని ఆరబెట్టి ఉంచారు. కొంత మంది పంట చేలోనే వదిలేశారు. ప్రభుత్వం స్పందించి మిర్చి రైతులకు మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.

మిర్చి సాగుకు తెగుళ్లు

సన్న రకం మిర్చి ఐదు ఎకరాల్లో సాగు చేశా. గత సంవత్సరం పంట దిగుబడి ఎక్కువగా వచ్చింది. ఈ సంవత్సరం మిర్చి పంటలకు తెగుళ్లు ఎక్కువగా వచ్చాయి. దీంతో పై మందుల పిచికారీ, ఎరువులకు వేల రూపాయలు ఖర్చయ్యాయి. దిగుబడి కూడా తగ్గింది. వ్యవసాయ అధికారులు పంటల సాగుపై అవగాహన కల్పించాలి.

-ఉమామహేశ్, యువరైతు (పెంచికల్ పేట్)

గత సంవత్సరం ధర చూసి పంట వేశాను

మిర్చి ధర గత సంవత్సరం రూ.23 వేల నుంచి 24 వరకు ఉండే. ధర చూసి మూడు ఎకరాల్లో మిర్చి సాగు చేశా. ఈ సంవత్సరం దిగుబడి తక్కువగా ఉంది. మరోవైపు మార్కెట్లో రూ.18 వేల నుంచి 19 వేల ధర పలుకుతున్నది. ఖర్చులు కూడా వస్తాయో లేదో అని దిగులుగా ఉంది.

-ప్రభాకర్, యువరైతు (ఎల్కపల్లి)

రైతులకు సరైన మద్దతు ధర కల్పించాలి

మిర్చి సాగు ఖర్చులు ఎక్కువయ్యాయి. దిగుబడి తగ్గిపోయింది. ఇటు ధరలు పడిపోయాయి. గత సంవత్సరంతో పోల్చుకుంటే మూడు నుంచి నాలుగు వేల రూపాయల నష్టం రానున్నది. మిర్చి సాగు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం సరైన మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి.

-సుధాకర్, యువరైతు (ఎల్కపల్లి)

నగదు లావాదేవీలపై నిఘా పెట్టాలి

కలెక్టర్ వెంకటేష్ దౌత్రే

ఆసిఫాబాద్, మార్చి 18 : లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బ్యాంకుల ద్వారా జరిగే నగదు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దౌత్రే అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణులతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో గల 2 శాసనసభ నియోజకవర్గాలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బ్యాంక్‌ల పరిధిలో జరిగే అనుమానిత నగదు లావాదేవీలపై ప్రత్యేక నిఘా పెట్టాలని తెలిపారు. బ్యాంక్ పరిధిలో రూ. లక్ష కంటే ఎక్కువగా నగదు జమ అయినా, డ్రా చేసిన వివరాలను ఎన్నికల ఖర్చుల పరిశీలకులకు అందించాలని, ఒకే ఖాతా నుంచి వివిధ ఖాతాలకు నగదు తరలింపు జరిగినట్లయితే వివరాలను పరిశీలించాలని తెలిపారు. నామినేషన్‌కు ముందే ఖాతా తెరిచేందుకు బ్యాంకులకు వచ్చే అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వాలని, అభ్యర్థుల కుటుంబ సభ్యులు, సంబంధీకులు, అనుచరుల ఖాతాల ద్వారా జరిగే నగదు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని తెలిపారు. 10 లక్షల రూపాయలకు మించి నగదు జమ అయినా, తీసుకున్నా ఆదాయ పన్ను శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. అనధికార, అనుమానిత నగదు లావాదేవీల వివరాలను ఎన్నికల సంఘానికి సూచించిన నమూనాలో పొందుపర్చి నివేదిక అందించాలని తెలిపారు. బ్యాంక్ నుంచి ఎటీఎం వివిధ శాఖలతో పాటు బ్యాంక్‌లకు సంబంధిత ఇతర ప్రాంతాలకు నగదు తరలించే సమయంలో సంబంధిత వ్యక్తులకు బ్యాంక్ వారిచే జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డు, తరలించే నగదు సంబంధిత పూర్తి వివరాలతో ప్రువీకరణ పత్రాలు ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి సంబంధించిన ఉత్తర్వులను అన్ని బ్యాంక్ లకు అందించడం జరిగిందని, అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కోవ హనుమంతరావు, వివిధబ్యాంకుల అధికారులు, రెవె న్యూశాఖ అధికారులు పాల్గొన్నారు.

న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లు

లోక్ సభ ఎన్నికల్లో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో జరిగే ఎన్నికల దృష్ట్యా స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లాలోని ఆసిఫాబాద్‌లో గల స్ట్రాంగ్ రూమ్ వద్ద నిర్వహిస్తున్న బందోబస్తు ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, తహసీల్దార్ శ్రీనివాస్ దేశ్‌పాండేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేయడం జరుగుతుందని, ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, పోలీస్ అధికారుల సమన్వయంతో గట్టి బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు ఉన్నారు.

జిల్లా న్యాయమూర్తిని కలసిన కలెక్టర్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్‌ను సోమవారం కలెక్టర్ వెంకటేష్ దోత్రే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఉన్నారు.

సివిల్ ఎస్ఈ కి సన్మానం

రెబ్బెన, మార్చి 18: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో సోమవారం సివిల్ ఎస్ఈగా భాధ్యతలు స్వీకరించిన షేక్ మదీనా బాషాకు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందించి సన్మానం చేసినట్లు బెల్లంపల్లి ఏరియా కాంట్రాక్టర్లు పైడిదర్, మహీధర్‌గౌడ్‌లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సివిల్ ఈఈలు రాజేంద్రప్రసాద్, మనోజ్, కాంట్రాక్టర్లు అంగల మురళీ, శ్రీనివాస్, రమేష్, కిరణ్‌లతో పాటు పలువురు ఉన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

కేంద్రంలో ఎన్నికల నియమావళి గురించి వివరిస్తున్న సీఐ రాంబాబు

పెంచికల్ పేట్, మార్చి18 : ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని కాగజ్‌నగర్ రూరల్ సీఐ అల్లం రాంబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం మండలంలోని పలు బెల్ట్ షాపులను తనిఖీ చేసి కొన్ని సరుకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ నిబంధన ప్రకారం ఏ ఒక్క వ్యక్తి కూడా 50 వేలకు ఎక్కువ ఉంటే తనిఖీల్లో పట్టుబడితే స్వాధీనం చేసుకుంటామని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు.

టీ షర్ట్స్ పంపిణీ

వాంకిడి, మార్చి 18 : మండలంలోని ఖీరిడిలో సోమవారం సెండే వాసు యువసేన ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో డైలీ క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలస్థాయి క్రికెట్ పోటీలో ఖీరిడి జట్టు పాల్గొందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి పై అవగాహన

వాంకిడి, మార్చి 18 : మండలంలోని అఖీని, పిప్పర్ గొంది, చౌపన్‌గూడ, పూల్లార గ్రామాల్లో సోమవారం ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి లక్షణాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింకి తిరుగుతూ సర్వే చేశారు. సర్వేలో భాగంగా తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్ర మంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్ తదితరులు ఉన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న కార్యదర్శులు

బెజ్జూర్, మార్చి 18 : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీవో రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని కోడేరు మండల ఎంపీపీ ఎంపీవోపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. ఎంపీపీపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శులు, సిబ్బంధి పాల్గొన్నారు.

సమయపాలన పాటించని అంగన్‌వాడీ కేంద్రాలు

పెంచికల్‌పేట్, మార్చి18 మండలంలోని 22 అంగన్‌వాడీ కేంద్రాల్లో పలు కేంద్రాలు ఒంటిపూట సమయపాలన పాటించకుండా యథావిధిగా 9 గంటల 30 నిమిషాలకు అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించారు. అదేవిధంగా ఎల్లూరు, సంజీవనగర్ అంగలో ఆయాలే విధులు నిర్వహిస్తున్నారు. టీచర్లు హాజరు కాలేదు. సూపర్‌వైజర్, ఐసీడీఎస్ పీఓ అంగన్‌వాడీ కేంద్రాలను పట్టించుకోవడం లేదనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సూపర్‌వైజర్ హసీనాను వివరణ కోరగా అంగన్‌వాడీ టీచర్లు గైర్హాజరుపై నా నుంచి ఎలాంటి అనుమతి పొందలేదని అన్నారు. సమయపాలన పాటించని అంగన్‌వాడీకేంద్రాలు, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

క్వార్టర్ల కేటాయింపునకు కౌన్సెలింగ్

మందమర్రి, మార్చి 18: సింగరేణి మందమర్రి ఏరియాలోని ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించేందుకు సోమవారం పట్టణంలోని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఏరియాలో 45 క్వార్టర్లను ప్రకటించగా 45 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవడంతో సీనియారిటీ ప్రకారం క్వార్టర్‌లను కేటాయించినట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ తెలిపారు. ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, డీవైజీఎం(ఐఈడీ) రాజన్న, డీవైపీఎం మైత్రేయ బంధు, పర్సనల్ విభాగం ఉద్యోగులు, ఎస్పీసీ సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ

మందమర్రి రూరల్ మార్చి 18: మామిడిగట్టులో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న నాంపల్లి సంగీత కుటుంబాన్ని సోమవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పరామర్శించారు. ఇక్కడ కొమురయ్య, రాంచందర్, అంజి, సంపత్, నంబయ్య, దుర్గం కుమార్, కమలా మనోహర్‌రావు, ఆసంపల్లి రాజయ్య ఉన్నారు.

బియ్యం పట్టివేత

మందమర్రి, మార్చి 18: అక్రమంగా తలిస్తున్న పీడీఎఫ్ బియ్యాన్ని మందమర్రి మండల పరిధిలోని చిర్రకుంట గ్రామం వద్ద సోమవారం పోలీసులు పట్టుకున్నారు. మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, మంచిర్యాల పట్టణంలోని ఎన్‌టీఆర్‌నగర్‌కు చెందిన వారణాసి లక్ష్మణ్ మండల పరిధిలోని చిర్రకుంట, శంకర్‌పల్లి, మామిడిగట్టు తదితర గ్రామాల ప్రజల వద్ద ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. సోమవారం చేపట్టిన తనిఖీల్లో లక్ష్మణ్ ఆటో ట్రాలీలో తరలిస్తున్న 3.5 క్వింటాళ్ల పీడీఎఫ్ బియ్యం పట్టుబడింది. బియ్యం తరలిస్తున్న లక్ష్మణ్‌పై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

వారసంతలకు వేలం పాట

కౌటాల, మార్చి 18 : మండల కేంద్రంలోని కౌటాలలో నిర్వహిం చే వారసంతలకు బుధవారం వేలం పాట నిర్వహించనున్నట్లు కార్యదర్శి సుబ్బ సాయి క్రిష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కూరగాయల సంతలో వేలం పాడే వారు 75వేలు, పశువుల సంతకు వేలం పాడే వారు లక్షా75వేలు ముందుగా డిపాజిట్ చేయాలని ఆయన సూచించారు.

పశువుల సంత..

సిర్పూర్(టీ), మార్చి 18 : మండలంలోని హుడ్కులీ పశువుల వారసంత (బైల్ బజార్)కు ఈ నెల 21న వేలంపాట నిర్వహించనున్నట్లు హడ్కులీ పంచాయతీ కార్యదర్శి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బైల్ బజార్ వేలంలో పాల్గొనే వారు రూ 50 వేలను డిపాజిట్ చేయాల్సి ఉంటుదన్నారు.

ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నిరసన

జన్నారం, మార్చి 18 :నాగర్ కర్నూల్ జిల్లా కోవేరు మండల ఎంపీవోపై జరిగిన దాడికి నిరసనగా ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్యాలయ సిబ్బంది సింగిడి రమేశ్, వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాహుల్, మోహన్ పాల్గొన్నారు.

గంగపుత్రుల హర్షం

మంచిర్యాల అర్బన్, మార్చి 18 : మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య రాష్ట్ర చైర్మన్‌గా మెట్టు సాయిని నియమించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ గంగపుత్ర సంఘం నాయకులు సోమవారం పట్టణంలోని సాయిరాంనగర్‌లో స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బలిజ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బొడెంకి మహేశ్, నాయకులు గుమ్ముల శ్రీనివాస్, మంచెర్ల సదానందం, బోరె శేఖర్, బొడెంకి కుమార్, గుమ్ముల కృష్ణంరాజు, ధర్మాజి పవన్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జ్యూస్ పంపిణీ

పెంచికల్ పేట్, మార్చి18 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి పరీక్ష కేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ వెంకటేశ్వరరావు పరిశీలించారు. పది పరీక్షలకు 100 శాతం విద్యార్థులు హాజరైనట్టు చీఫ్ సుపరింటెండెంట్ గోపాల్ తెలిపారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులకు నౌనురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జ్యూస్ బాటిళ్లను అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ గోపాల్, మండల కో ఆప్షన్ సభ్యులు సాజిత్, నాయకులు తిరుపతి, కైరాత్, యువకులు మరియు విద్యార్థులు, తదిత రులు పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత

చింతలమానేపల్లి, మార్చి 18: మండల కేంద్రంలోని హేటిగూడలో సోమవారం 4 లీటర్ల గుడుంబా పట్టుకున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. అక్రమంగా గుడుంబా విక్ర యా లు జరుగుతున్నాయని ముందస్తు సమాచా రంతో జిల్లా ఎస్పీ సురేశ్‌కుమార్ ఆదేశాల మేరకు ఓ ఇంట్లో తనిఖీలు నిర్వహించామన్నారు. అక్రమంగా గుడుంబా అమ్ము తున్న లోడెల్లి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కేసు నమోదు

చింతలమానేపల్లి, మార్చి 18 : మండ లంలోని గంగాపూర్ అంబగట్టకు చెందిన అకిరెడ్డి సాయిరాణి (20) యువతి అదృశ్యమైనట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. యువతి ఈ నెల 16న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. యువతి సోదరుడు సాయి కృష్ణ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రాష్ట్ర అధికారులను కలిసిన జిల్లా చైర్మన్

మంచిర్యాల అర్బన్, మార్చి 18 : ఐఆర్‌సీఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆ శాఖ ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్‌రావు, అడ్మినిస్ట్రేషన్ అధికారి కోటిరెడ్డిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) చైర్మన్ కంకణాల భాస్కర్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఐఆర్‌సీఎస్ ఎన్నికలు, కార్యవర్గ సభ్యుల మొదటి సమావేశ తీర్మానాల కాపీలను అందజేశారు. అనంతరం జిల్లా శాఖకు కావాల్సిన సదుపాయాలు, అవసరాల గురించి చర్చించారు. ఈ-రక్త్ కోష్ (కేంద్రీకృత బ్లడ్ బ్యాంకు మేనేజ్‌మెంట్ సిస్టం) సాఫ్ట్‌వేర్‌కు కావాల్సిన బడ్జెట్ అందించాలని కోరగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంటనే రూ. 3 లక్షల బడ్జెట్‌ను విడుదల చేసేందుకు అంగీకరించారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

సీసీసీ నస్పూర్, మార్చి 18: జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంచిర్యాల జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా సోమవారం నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో మంచిర్యాల, నస్పూర్ జర్నలిస్టులతో పాటు రెడ్డి సంఘం నాయకులు సత్కరించారు. ఇంటి స్థలాలపై ప్రభుత్వంతో చర్చించామన్నారు.

పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

కౌటాల: తలోడిలో పశువులకు టీకాలు వేస్తున్న పశు వైద్యాధికారి శ్రీకాంత్

కౌటాల, మార్చి 18 : 4 సంవత్సరాలు పై బడిన పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు పశు వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు. సోమవారం మండలంలోని తలోడిలో పశు వైద్య శిబిరం నిర్వహించి పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ప్రతి రైతు వారియొక్క పశువులు, గేదెలకు తప్పకుండా ఈ టీకాలు వేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం వచ్చే నెల 15వ తేది వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది రాజన్న, ప్రకాశ్, రైతులున్నారు.

వాంకిడి, మార్చి 18 : మండలంలోని ఖమానలో సోమవారం 450 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస